శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో
వేమిరెడ్డి దంపతుల భేటీ

కోవూరు నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి
కనిగిరి రిజర్వాయర్ ఆధునీకరణ పనులు చేపట్టండి
ముదివర్తి ముదివర్తి పాలెం వరకు కాజ్వే నిర్మాణ పనులను వేగవంతం చేయండి
గంగపట్నం పల్లిపాళెం ఉప్పుటేరు వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించండి
సీఎంఆర్ఎఫ్ పెండింగ్ ఫైళ్లను పరిష్కరించి పేదలను ఆదుకోండి



కోవూరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త కోవూరు నియోజకవర్గంలోని లోని పలు అభివృద్ధి పనులు అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిశారు.

- కోవూరు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా కనిగిరి రిజర్వాయర్ ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టాలని కోరారు.
- ముదివర్తి ముదివర్తి పాలెం వరకు కాజ్వే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అలాగే గంగపట్నం పల్లిపాలెం గ్రామంలో ఉప్పుటేరు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు.
- బుచ్చిరెడ్డి పాళెం ఫైర్ స్టేషన్‌కు కావాల్సిన అదనపు సిబ్బందిని వెంటనే నియమించాలని ఈ సందర్భంగా వేమిరెడ్డి పంతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు.
- కాలం చెల్లిపోయిన సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులను పరిశీలించాలని మరియు నిరుపేదల వైద్య సదుపాయాలకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన క్లియర్ చేయాలని వారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు. వేమిరెడ్డి దంపతులు విన్నవించిన అంశాలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కనిగిరి రిజర్వాయర్, వంతెనల నిర్మాణానికి సంబంధించి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే CMRF ఫైళ్ల క్లియరెన్స్‌కు సానుకూల నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. వేమిరెడ్డి దంపతులతో సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన వారిలో నెల్లూరు నగర మేయర్ రూప్ కుమార్ యాదవ్ కూడా ఉన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 1777 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 68.350టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టా 2500, కండలేరు వరద కాలువకు 2000 క్యూసెక్కులు, పెన్నా నదికి 1400క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.258 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

ఉద్యాన వన నర్సరీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల

నెల్లూరు కలెక్టరేట్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త జిల్లాలో ఉద్యాన వన నర్సరీ ఏర్పాటుకు పెన్నా, సంగం బ్యారేజ్ పరిసర లేక మరేదైనా ప్రాంతంలో అనువైన ప్రదేశంలో 5 సంవత్సరాల లీజు ప్రాతిపదికన అవస రమైన ప్రతిపాదనలు సిద్ధం చాయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని యస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాలులు ఉద్యాన వన శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల ఉద్యాన వన శాఖ అధికారులు ఆయా మండలాలలో ఒక ప్రత్యేక థీంతో పనిచేసి ఆ మండలాలకు గుర్తింపు వచ్చేలా చూడాలన్నారు. నిర్దేశిత లక్ష్యసాధన కాకుండా వినూత్నంగా ఆలోచించ వలసిన అవసరం ఉందని, తదనుగుణంగా నెల్లూరు జిల్లా వైపు అందరిని ఆకర్షించేలా చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ప్రాధాన్యతా రంగాలలో ఉద్యాన వన శాఖ ఒకటి అని అన్నారు. కలువాయి, సైదాపురం దుత్తలురు లో ఉన్న కోల్డ్ స్టోరేజ్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఫాం పాండ్స్‌ను పంచవలసిన అవసరం ఉందన్నారు. అంతే కాకుండా పాలీ హౌసెస్ లను పెంచాలని రాష్ట్రం మొత్తం నెల్లూరు వైపు చూసేలా ఉండాలన్నారు. ఉద్యాన వన అధికారులు శాస్త్రీయ దృక్పదం నుండి బయటికి వచ్చి వినూత్నంగా ఆలోచించి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. కొత్తదనంతో పెద్ద పెద్ద ఆలోచనలు చేసి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. దానికి అవసరమైన నిధులు సమకూర్చడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా ఒక జిల్లా ఒక ప్రాడక్ట్‌గా గుర్తింపు ఉండాలన్నారు. మోడరన్ నర్సరీలు ఏర్పాటు చేయ వలసిన అవసరం ఉందన్నారు. ఉద్యాన వస శాఖ సంబందిత శాఖలతో సమన్వయ పరచుకోవాలన్నారు. ప్రతి మండలం ఒక ఉద్యాన పంటల హబ్‌గా ఉండలాన్నారు. డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ అధికారి నాగరాజ కుమారి, మెప్మా అధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తొలుత జిల్లా ఉద్యాన శాఖ అధికారిరమణారెడ్డి అమలు చేస్తున్న పనుల పురోగతి పే పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసారు.

చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా ఇప్పించాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, ఎదుగుదలకు నులిపురుగుల నివారణ మాత్రలను తప్పనిసరిగా అందించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం ఉదయం నెల్లూరు నగరంలోని ఈ ఎస్ ఆర్ ఎం హైస్కూల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను కలెక్టర్ అందించారు.

జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లవైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సూచనల మేరకు 119 సంవత్సరాల వయసు గల బాల బాలికలు అందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా అందించాలన్నారు. ఈ నెల 24న కూడా ఈ మాత్రల పంపిణీ జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. చిన్నారుల్లో ఎదుగుదల, మెరుగైన ఆరోగ్య సంరక్షణకు ఈ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయని, తల్లిదండ్రులందరూ కూడా తమ బిడ్డలందరికీ ఈ మాత్రలను తప్పనిసరిగా అందించాలన్నారు. కలెక్టర్ వెంట డిఎంహెచ్వో డాక్టర్ సుజాత, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ యశ్వంత్, డెమో కనక రత్నం తదితరులు ఉన్నారు.

రెవెన్యూ విభాగంతో వారాంతపు సమీక్ష
కమిషనర్ వై.ఓ.నందన్

నెల్లూరు కార్పోరేషన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ వారాంతపు సమీక్ష సమావేశం మంగళ వారం రెవెన్యూ సిబ్బందిత కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి కేవలం 42 రోజులు మాత్రమే ఉన్నాయని కావున రెవెన్యూ సిబ్బంది అందరూ గత ఏడాది ఆస్తి పన్నులు చెల్లించిన వారు ఈ సంవత్సరం చెల్లించని వారి వద్ద వసూలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తద్వారా సుమారుగా 20కోట్లు ఆస్తిపన్ను వసూళ్లు అవుతుందని ఈ సందర్భంగా సిబ్బదికి తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని మొండి బకాయిదారులు జాబితాలోని బకాయి దారులను నేరుగా కలిసి వారు చెల్లిస్తానన్న గడువు సమయంన తిరిగి మరల వారి వద్దకు వెళ్లి పన్నులు వసూలు జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సచివాలయ పరిధిలోని కొత్తగా నిర్మించిన భవనాలు, కమర్షియల్ భవనాలు గుర్తించి వాటిని ట్యాక్స్ పరిధిలోకి తీసుకొని రావాల్సిందిగా ఆదేశించారు. వీటితో పాటు ఇంకా విధించాల్సి న ఖాళీ స్థలములు పన్నులు వెంటనే గుర్తించి ట్యాక్స్ పరిధిలోకి తీసుకురావాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆస్థిపన్ను, కొళాయిపన్ను, డ్రైనేజి పన్నుల వసూళ్ళకు చర్యలు చేపట్టాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్ఓ వాసుబాబు, రెవెన్యూ అపీసర్లు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయానికి రూ.500 కోట్లు మాత్రమే.. రైతులు నిరాశలో
- కాకాణి గోవర్ధన్ రెడ్డి

తోటపల్లి గూడూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేవలం రూ.500 కోట్లు మాత్రమే కేటాయించడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. తోటపల్లి గూడూరు మండలం వరిగొండ గ్రామంలో వైఎస్సార్సీపీ నేత చింతమరెడ్డి దశరథరామిరెడ్డి అత్త దువ్వూరు సరోజనమ్మ మృతి చెందడంతో ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి, తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకవంటిదని, కానీ బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారంలో తమ పార్టీ ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటుందని స్పష్టం చేశారు. సరోజనమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో రాష్ట్ర వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు చిల్లకూరు సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పల శంకరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన నారాయణ విద్యార్థులకు అభినందన

నెల్లూరు,ఫిబ్రవరి17 ప్రభాతవార్త-విద్య ఎన్‌టిఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నగరంలోని స్థానిక హరనాథపురం నారాయణ ఐఐటి అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి విజయ కేతనం ఎగురవేశారు. వి.కుశాల్ 99.94, పర్సంటైల్స్‌లో జాతీయస్థాయిలో ప్రథమస్థానం కైవశం చేసుకోగా పి.అక్షయ్ వశిష్ట 99.92, ఎం.యశ్వంత్ 99.88, జి.సాయి లిఖిత్99.88, ఎస్.విష్ణుజ్ఞాతిక 99.87, కుష్వంత్ 99.86, టి.దత్తసాత్విక్ 99.74, సాయికిరణ్ 99.41 పర్సంటైల్స్ సాధించి ప్రతిభ కనపరిచారు. అనంతరం స్థానిక కళాశాలలో మంగళవారం అత్యధిక పర్సంటైల్స్ సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతు తమ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్త పర్సంటైల్స్‌ను సాధించటం గర్వకారణమన్నారు. ఇంతమంది విద్యార్థులు జెయియి మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధించి అడ్వాన్స్‌కు అర్హత సాధించటం సంతోషదాయకమని పేర్కొన్నారు. తమ అధ్యాపకుల నిరంతర కృషి, పటిష్టమైన విద్యాప్రణాళిక, ఒత్తిడి లేని విద్యతో ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించటం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. డీన్స్, కోర్‌డీన్స్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక
- నెల్లూరు జిల్లా పారిశ్రామిక వినియోగదారులు సమస్యలు ఉంటే నేరుగా తిరుపతి కార్పొరేట్ ఆఫీసులో సీఎండీ కి తెలుపవచ్చు
- నెల్లూరు జిల్లా హెచ్‌టీ వినియోగదారులకు చక్కటి అవకాశం
- ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి

నెల్లూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త -వైద్యం ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య, అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలోని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి బుధవారం వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆ సంస్థ చైరనమన్ మేనేజింగ్ డైరక్టర్ శివశంకర్ లోతేటి మంగళవారంఒక ప్రకటనలో తెలిపారు. విదునయత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా ఇపనపటికే డయల్ యువర్ సీఎండీ డయల్ యువర్ ఎస్ఈ కరెంటోళ్ళ జనబాట లాంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. అదే విధంగా ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోపారిశ్రామిక విద్యుత్ సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10.30గంటల నుంచి 11.30గంటల వరకు పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయంలో ప్రతి నెల మొదటి బుధవారం ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ పరిధిలో పరిష్కారానికి నోచుకోని పారిశ్రామిక విద్యుత్ సమస్యలను ప్రతి నెల మూడవ బుధవారం తిరుపతిలోని ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా నేరుగా సీఎండీని కలిసి ఆ సమస్యల్ని విన్నివించుకోవచ్చని తెలిపారు. తద్వారా విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సదవకాశాన్ని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు 1912 లేదా 1800425155333కు కాల్ చేయడం లేదా వాట్సప్ నెంబరు 9133331912కు చాట్ చేయడం ద్వారా తమ విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.

జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఓవెల్ విద్యార్థుల ప్రతిభ

నెల్లూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త-విద్య ఎన్‌టిఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లో గల ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. సిహెచ్.జ్ఞక్షు అనిర్వన్య వర్ధన్‌రెడ్డి 99.58 పర్సంటైల్స్ సాధించి సత్తా చాటగా,కే.జోయల్ సుభాష్99.23, ఎన్.ధనుంజయ్‌రెడ్డి 99.10, వై.సాయి సాత్విక్ 99.09 పర్సంటైల్స్ సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉత్తమ పర్సంటైల్స్ సాధించిన విద్యార్థులకు స్థానిక కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్ రంగిశెట్టి వేణు, సిఈఓ రంగిశెట్టి ప్రమీలలు మాట్లాడుతు తమ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్త పర్సంటైల్స్‌ను సాధించటం సంతోషదాయకమన్నారు. అలాగే 21మందికి పైగా విద్యార్థులు 91కి పైగా పర్సంటైల్స్‌ను సాధించారని, 40మందికి పైగా విద్యార్థులు జెయియి మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధించి అడ్వాన్స్‌కు అర్హత సాధించటం జరిగిందన్నారు. ఫిజిక్స్‌లో 99.85,మ్యాథ్స్‌లో 99.30, కెమిస్ట్రీలో 99.17 సాధించటం జరిగిందన్నారు. నిరంతరం తమ అధ్యాపకుల కృషి, పటిష్టమైన విద్యాప్రణాళిక, ఒత్తిడి లేని విద్యతో ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించటం జరిగిందన్నారు. మెయిన్స్‌లో రాణించిన వీరు త్వరలో జరుగనున్న అడ్వాన్స్ ఫలితాల్లో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. జిఎం మహదేవయ్య, ఈడి బాలు, డిజిఎం సుదీర్‌బాబు, రాము, రఘురాం, అఖిల్,విద్య, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో మనం ఒక అడుగు ముందుకు వేస్తే సమాజం మన వెనుక నడుస్తుంది
త్వరలో నూరే మదానీ మసీదు ద్వారా స్కిల్ డెవలప్మెంట్ తిరిగి ప్రారంభిస్తాం
మసీదులు దర్గాల ద్వారా వచ్చే ఆదాయం పేదవారికి ఉపయోగపడాలి
ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

నెల్లూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త -వైద్యం ఇటీవల కాలంలో నియమించిన షాది మంజిల్ కమిటీ తో పాటు నెల్లూరు నగరంలోని ప్రసిద్ధ మసీదులైన అబ్బాస్ అలీ ఖాన్, జామియా, నూరే మదాని లకు నూతన కమిటీలు నియమించి కమిటీ సభ్యులతో మంగళవారం ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సంస్థలు పేదవారికి ఉపయోగపడేలా ప్రణాళిక రూపొందించే ముందుకెళ్తున్నామని తెలిపారు. గతంలో తన మేయర్ గా, నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు ఆడవారి కోసం డెవలప్మెంట్ ఏర్పాటు చేశామని గత వైసిపి ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేసిందని, దానిని తిరిగి నూరే మదాని మసీదు ద్వారా ప్రారంభిస్తామని తెలిపారు. దర్గాలు మసీదులో నుంచి వచ్చే ఆదాయ వనరులు ముస్లిం పేద బిడ్డల చదువులకు, ఆడబిడ్డల వివాహాలకు ఉపయోగించాలని అన్నారు. కసుమూరు దర్గా లో నిత్య అన్నదానం, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ప్రారంభించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దదర్గాల్లో అన్నిటిలో నిత్య అన్నదానం ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఏ ఎస్ పేట దర్గా లో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం రెడీ అయిందని మంత్రి ఆనం షెడ్యూల్ తీసుకొని ప్రారంభిస్తామని తెలిపారు. బరాషహీద్ దర్గా, కోటమిట్ట షాదీ మసీదులో మరో రెండు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. సమాజ సేవ లో మనం ఒక అడుగు ముందుకు వేస్తే సమాజం మన వెనుక నడుస్తుందని అన్నారు. లక్ష రూపాయల కిట్ ఇచ్చి 50 మంది పేద ఆడబిడ్డల వివాహాలు చేస్తామని షాది మంచిది కమిటీ ప్రమాణం చేసిందని అవి కూడా త్వరలో ప్రారంభమవుతాయని అన్నారు. అందరూ సమాజం కోసం ఏదో ఒకటి చేయాలనుకునే వాళ్లేనని మనం వారికి అవకాశం కల్పించాలని అన్నారు. సమావేశంలో మొయినుద్దీన్, కరిముల్లా, ఇంతియాజ్, రియాజ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలంటూ డిఈఓకి వినతి

నెల్లూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త-విద్య జిల్లాలోని ప్రవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లాలోని అన్నీ ప్రవేట్ పాఠశాలల అసోసియేషన్స్ నాయకులు ఏకమై జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావుకు ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతు గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి 25శాతం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత విద్యకు సంబందించిన బకాయిలను ఇవ్వలేదని , వెంటనే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నూతన సంవత్సరంలో 12.1 ప్రకారం 25శాతం ఉచిత విద్యను అందించే అంశాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేయ్యాలని తాము నిర్ణయించుకోవటం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుల జాబితాతో పాటూ వ్యక్తిగత సమాచారమైన ఆధార్, పాన్ వంటివి కూడా సమర్పించాలని కోరటం దారుణమని, దీనిని ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నారన్నారు. రెన్యువల్స్ విషయంలో తమనకు అనేక జీవోలు ఇబ్బందులకుగా ఉన్నాయన్నాని, వాటిని సవరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అప్స రాష్ట్ర నాయకులు అన్వర్‌బాషా, అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్,కోశాధికారి కృష్ణారావు, అప్సా నాయకులు కొండారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సాయి మహావిద్యాలయ అధినేత టి.నారాయణ, తదితర కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం
- జిల్లాలో 93శాతం నులిపురుగుల నివారణ మాత్రలు వినియోగం

నెల్లూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త -వైద్యం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో, కళాశాలల్లో 5,35,499 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించి వ్యాధి నిర్మూలనకు కృషి చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి వి.సుజాత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పక్రియలో 93శాతం ప్రగతి సాధించడం జరిగిందని, మిగిలిన ఏడు శాతం పూర్తి చేసి 100 శాతంలక్ష్యాన్ని సాధించేందుకు మరో మారు ఈనెల 24వ తేదీ ఆల్బెండజోల్ మాత్రలు మింగించాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించినట్లు ఆ ప్రకటనలో తెలిపారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఇతర స్వచ్ఛంద సేవా సంస్థలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

రాపూరు పంచాయితీలో క్షీణిస్తున్న పారిశుధ్యం : పట్టించుకోని పాలకులు,అధికారులు

రాపూరు,ఫిబ్రవరి17ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులో పారిశుధ్యం రోజు,రోజుకు క్షీణిస్తుంది. ప్రధానంగా పలు వీధులలో చెత్త పేరుకుపోతున్నప్పటికి వాటిని తోలగించడం లేదు. దీంతో ఈ చెత్త నుండే వచ్చే దుర్వాసనతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఒక పక్క స్వచ్ఛ పంచాయితీ అంటూ ర్యాలీలు చేస్తూ వీదులను శుభ్రంగా వుంచాలని చెపుతున్నప్పటికి మండల కేంద్రంలోనే చెత్త పేరుకోని పోవడం పట్ల ఇదేనా స్వచ్ఛ పంచాయితీ అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రధానంగా రాపూరులోని కోత్తపేట, శివాలయం దగ్గర వున్న నార్త్ పాఠశాల, పాత బజారువీధి, వినాయకుని గుడి వద్ద పెద్ద ఎత్తున చెత్త పేరుకోని పోయివుంది. దీంతో ప్రజలు దోమల కారణంగా అనేక వ్యాధులకు గురైతున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయితీ అధికారులు స్పందించి ప్రతి రోజు పంచాయితీలో చెత్త తోలగించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు నులుపురుగు మాత్రలు పంపిణి

చేజర్ల ఫిబ్రవరి 17 ప్రభాతవార్త మండలకేంద్రమైన చేజర్ల మెయిన్ మోడల్ ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులకు జాతీయ నులుపురుగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం వైద్య సిబ్బందిఆల్బెండ్‌జోల్ మాత్రలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి -1 ఇందిరా విద్యార్థులకు నులిపురుగు మాత్రలుఅందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు టిమోహన్, ఏఎన్ఎం అరుణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించండి

చేజర్ల ఫిబ్రవరి 17 ప్రభాతవార్త చేజర్లలలో అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతు మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి భారతీయ మహాసేన నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. మంత్రి స్పందిస్తు సంబందిత లేఖను చేజర్ల తహసిల్దారు ఆర్.మస్తానయ్యకు పంపించారు. బోడిపాడు సబ్‌స్టేషన్ పక్కన సర్వే నెంబర్ 1185లో అరఎకరం భూమిని సామాజిక భవనానికి కేటాయించమని వారు మంత్రి ద్వారా తహసిల్దారను కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన తహసిల్దారు త్వరలోనే స్థలానికి సంబందించిన విధి విధానాలు ఖరాలు చేసి సర్వే ద్వారా భూమిని కేటాయిస్తామని తెలిపారు. అంబేద్కర్ భవన నిర్మాణం ద్వారా సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సౌకర్యం కలుగుతుందని ప్రతినిదులు పేర్కున్నారు.భారతీయ మహాసేన అధ్యక్షులు జువ్విగుంటబాబు, జి పెంచలయ్య, మధు తదితరులు పాల్గొన్నారు. అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

తల్లిదండ్రులు విద్యార్థులతో సమావేశం

కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : కావలి వెంగళరావునగర్‌లోని ప్రభుత్వ బిసి బాలుర హాస్టల్‌లో కావలి డివిజన్ సహాయ బిసి సంక్షేమాధికారి అరుణమ్మ అధ్యక్షతన వసతిగృహ సంక్షేమాధికారి బండికోటి చలపతిరావు ఆధ్వర్యంలో మంగళవారం తల్లిదండ్రుల వసతిగృహ విద్యార్థులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులకు త్వరలో జరగబోవు పబ్లిక్ పరీక్షలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు ఇచ్చి అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెరుగైన ఫలితాలు సాధించే దిశగా సూచనలు ఇచ్చారు. విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి భాష మేదా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జానకిరామ్ ఉపాధ్యా యులు శ్రీనివాసులు,బ్రహ్మరెడ్డి, సంక్షేమాధికారి శ్రీకాంత్, ట్యూటర్లు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూమి వివాదంలో దివ్యాంగుడిపై దాడి

కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : దివ్యాంగునిపై దాడి జరిగిన సంఘట జలదంకి మండలం తిమ్మసముద్రం గ్రామంలో జరిగింది. బాధితుడి కుమార్తె నాగలక్ష్మి వివరాల మేరకు తిమ్మసముద్రం గ్రామంలో వంశపారంపర్యంగా వస్తున్న 2.16సెంట్ల మెట్టభూమి మా తండ్రి నాగి వెంకటేశ్వర్లకు ఉందని తెలిపారు. ఆ భూమి వివాదంలో దివ్యాంగుడైన మా తండ్రి నాగి వెంకటేశ్వర్లును మంగళవారం అదే గ్రామానికి చెందిన కాసు మహేశ్వరరావు, కాసు పద్మావతి, కాసు రామసుబ్బమ్మ, మేకల శ్రీనివాసులు కర్రలతో, రాళ్ళతో దాడి చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం గాయాలు కారణంగా స్థానిక ఏరియా ఆసుపత్రికి వైద్యచికిత్సల నిమిత్తం తీసుకొని వెళ్ళడం జరిగిందన్నారు. బలమైన గాయాలు కారణంగా మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించాలని వైద్యులు తెలిపారు. మా తండ్రిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు. బాధితున్ని జాతీయ విబిన్న ప్రతిబావంతుల జాతీయ ప్రదాన కార్యదర్శి ముసునూరు దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకటరావు పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఎంఇఒను సన్మానించిన " పాపిశెట్టి "

అనంతసాగరం, ఫిబ్రవరి17,ప్రభాతవార్త: మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల విద్యావనరుల కేంద్రంలో విద్యాశాఖాధికారి -2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ డైరెక్టర్ పాపిశెట్టి నర్శింహులు, కరస్పాండెంట్ గోలి ప్రభాకర్‌లు శాలువాలతో ఘనంగా సన్మానించి షీల్డ్‌ను అందజేశారు. పాపిశెట్టి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఎంఇఒగా జిల్లా కలెక్టర్ నుండి అవార్డు అందుకున్న కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని సన్మానించామన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాజారసూల్, తాజుద్దీన్, మండల ఖాజీ తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో వక్త-2026 పోటీలు

మర్రిపాడు, ఫిబ్రవరి17,ప్రభాతవార్త: మర్రిపాడు మండలంలోని చిలకపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్త-2026 పోటీలు నిర్వహిం చారు. ఈసందర్భంగా జనవిజ్ఞానవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కె.పోలయ్య విద్యార్థులకు సైన్స్‌పట్ల సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులు సమాజంలో జరిగేటటువంటి మార్పులను గమనించి ముందుకు వెళ్ళాలన్నారు. ఎప్పటికప్పుడు సైన్సును అలవర్చుకుంటూ విద్యపట్ల శ్రద్ధవహించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. మండలంలోని మరికొన్ని ఉన్నతపాఠశాలలో ఈ వక్తపోటీలు నిర్వహించి ఆ తర్వాత మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారుతి కేశవకుమార్, ఉపాధ్యాయులు శివరామిరెడ్డి, నర్శింహులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తలసేమియా బాధిత చిన్నారులకు ఉచిత గుండె పరీక్షలు

కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : గుంటూరు రమేష్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ చిన్నపిల్లల గుండెవ్యాధి నిపుణులు మంగళవారం రెడ్‌క్రాస్ తలసేమియా బాధిత చిన్నారులకు 2డి ఎకోస్కాన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా తలసేమియా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.శ్రీదర్ మాట్లాడుతూ తలసేమియా బాధిత చిన్నారులకు తరచూ రక్తం ఎక్కించడం వల్ల శరీరంలో ఐరన్ నిల్వలు పెరిగే అవకాశం ఉన్నందున వారికి శరీరంలోని ఐరన్ బయటకు వెళ్ళడానికి మందులు ఇస్తామని దీంతో పాటు ప్రతి ఆరు నెలలకు గుండెకు సంబంధించిన 2డిస్కాన్ పరీక్షలు చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. తన మిత్రులు ప్రముఖ చిన్న పిల్లల గుండెవ్యాది నిపుణులు డాక్టర్ ఆర్.జ్యోతి ప్రకాస్‌రెడ్డి తన ఖర్చులతో గుంటూరు నుంచి వచ్చి ఒకొక్కరికి మూడువేల రుపాయల ఖర్చు అయ్యే వైద్య పరీక్షలను 16మందికి ఉచితంగా చేశారని తెలిపారు. మిగతా వారికి అవసరమైనప్పుడు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతిప్రకాష్‌రెడ్డిని రెడ్‌క్రాస్ బాద్యులు ఘనంగా సత్కరించారు. పట్టణంలోని వ్యాపార ప్రముఖులు కొత్త సత్యనారాయణ తన మనవుడు ఆశ్రీత్ జన్మదినాన్ని తలసేమియా చిన్నారుల మధ్య నిర్వహించుకోవడంతో పాటు తలసేమియా కేంద్రం నిర్వహణకు రూ.10వేలు విరాళం అందజేశారు. విశ్రాంత బ్యాంకు అధికారి రమణారెడ్డి పాల్గొని తలసేమియా కేంద్రం నిర్వహణకు ప్రతినెల నాలుగు వేల ఐదువందల రుపాయలు జీవితాంతం ఇస్తానని ప్రకటిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొని తలసేమియా కేంద్రం నిర్వహణకు ప్రతినెలా నాలుగు ఐదువందల రుపాయలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డి.రవిప్రకాష్, కె.హజినారపరెడ్డి, కలికి శ్రీహరిరెడ్డి, బెజవాడ ప్రసన్నకుమార్, గొట్టిపాటి మనోరమ, రోటరీక్లబ్ అధ్యక్షులు ఏ.రమేష్‌రెడ్డి, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ జి.హరనాథ్, తలసేమియా కేంద్రం పోషక సభ్యులు పాల్గొన్నారు.

విజయవంతంగా నులిపురుగుల మాత్రల పంపిణీ

రాపూరు,ఫిబ్రవరి17ప్రభాతవార్త జాతియ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగినట్లు రాపూరు మండలం, వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా మండలంలోని 188, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు, కళాశాలలు,అంగన్‌వాడి కేంద్రాలలో 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు 10098 మందికి గాను 9903 మందిచే ఆల్బెండోజల్ 400 యంజీ మాత్రలను మింగించడం జరిగిందన్నారు.మిగిలిన వారికి మ్యాప్ ఆప్ ద్వారా మాత్రలను మింగించడం జరుగుతుందని తెలిపారు. యంపీడీఓ మారెళ్ళ భవాని ఆధ్వర్యంలో వైద్యాధికారులు డాక్టర్ సూర్య ధర్మేంద్ర, డాక్టర్ బాను, డాక్టర్ సుదర్శనల పర్యవేక్షనలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్రార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేకాధికారి సి.రామ్మోహన్ రావు పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంఇఒ గుండవోలు శ్రీనివాసులు, హెల్త్ సూపర్‌వైజర్ పోలు కిశోర్ కుమార్, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోండి : డి సి ఓ గురవప్ప

విడవలూరు,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: మండలంలో ఉన్న రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని ప్రభుత్వం ప్రకటించిన ధరలకు అమ్మకాలు చేసుకోవచ్చని జిల్లా సహకార అధికారి గురవప్ప పేర్కొన్నారు. మంగళవారం విడవలూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా డిసిఓ మాట్లాడుతూ ప్రతి రైతు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలించి తదుపరి గిట్టుబాటు ధరలకు అమ్మకాలు చేసుకోవచ్చని రైతులను కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నింపే గోని సంచులు సిద్ధంగా ఉన్నాయని ఆయన అన్నారు.విడవలూరు సొసైటీ చైర్మన్ పొన్నలూరు పురంధర్ రెడ్డి డి సి ఓ గురవప్పకు మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సన్మానం చేసి పూలమొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ దొగ్గోలు రవి పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

గూడూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త గూడూరు మండల పరిధిలోని అయ్యవారి పాలెం గ్రామం హై స్కూల్ నందు నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ నట్టల నివారణ ఆరోగ్యాన్నీ కాపాడుతుందని , శరీరంలో రక్త హీనత తగ్గిస్తుందని తెలిపారు. అదేవిధంగా పిల్లల్లో జ్ఞాపక శక్తి మెరుగుపడుతుందన్నారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆరు నెలలకు రెండు సార్లు నట్టల నివారణ కార్యక్రమం నిర్వహిస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలన్నారు. హెల్త్ సూపర్వైజర్ మస్తానయ్య, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, రత్నా కుమారి, విష్ణు ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

చిల్లకూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త చిల్లకూరు పిహెచ్‌సి పరిధిలో గురుకుల పాఠశాల నందు గల 43 మంది విద్యార్థులుకు కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా చిల్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ తేజస్విని వైద్యాధికారి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ సహకారంతో విద్యార్థులుకు ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి భోజనం అనంతరం మాత్రలు నమిలి మ్రింగించారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, హ్యాండ్ వాష్ గురించి ఆరోగ్యవిద్య భోదించారు. ఈ కార్యక్రమంలో ఆప్తల్మిక్ ఆఫీసర్ జివి రమణ, చిల్లకూరు 2 ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, సిహెచ్‌సి సిబ్బంది లక్ష్మి, సిహెచ్ఓ, ఎంఎల్‌హెచ్‌పి, పోలమ్మ ఎంపిహెచ్ఏ (ఎఫ్) సావిత్రి, ఆశా పాల్గొన్నారు.

రాష్ట్రంలో గాల్లో దీపంలా మారిన ఆడబిడ్డల రక్షణ

- వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి

నెల్లూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త -వైద్యం రాష్ట్రంలో ఆడబిడ్డల రక్షణ గాల్లో దీపంలా మారిందని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి మంగళవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. మదనపల్లిలో అదృశ్యమైన బాలికను చంపి డ్రబ్బులో దాచిన నిందితుడు. పట్టణంలోని నీరుగట్టువారి పల్లికి చెందిన ఆ చిన్నారి ఓ వ్యక్తి దారుణంగా చంపి డ్రబ్బులో కుక్కినట్లు గుర్తింపు. చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు రోజుకొక కీచకపర్వం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుండి మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యలను అరికట్టడంలో ఈ కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. రోజు ఏదో ఒక చోట అబం సుభం తెలియని చిన్నారులపై అఘాయిత్యాలు, హత్యలు జరుగుతున్న హోమ్ మినిస్టర్ కి చీమకుట్టినట్లు లేదన్నారు. కూటమి నాయకుల, కార్యకర్తలే కీచకులుగా మహిళలను, చిన్నారులను లైంగికంగా వేదిస్తున్న కనీస చర్యలు లేవు. ఆడ బిడ్డపై చేయి వేస్తే అదే ఆఖరి రోజు అన్న చంద్రబాబు , మహిళలపై చేయి వేస్తే తాట తీస్తా అన్న డిప్యూటీ సీఎం ఏ ఒక్క సంఘటనలోనైన స్పందించిన దాఖలాలు లేవు అన్నారు. జగనన్న ప్రభుత్వంలో దిశా చట్టాన్ని తెచ్చి మహిళలకు రక్షణగా నిలిబడితే దాన్ని కూడా నిర్వీర్యం చేసిన కూటమి ప్రభుత్వం. శాంతి భద్రతల విషయంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి అక్రమ కేసులు, దాడులు తప్ప అభివృద్ధి చేసింది ఏమి లేదన్నారు. మహిళలపై విద్యార్థులపై లైంగిక వేదింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైసీపీ మహిళా విభాగం డిమాండ్ చేస్తుందన్నారు.

తిరుపతి అర్బన్ హౌసింగ్ లేఅవుట్లలో జరిగిన అవినీతికి చర్యలేవి..?

నెల్లూరు అగ్రికల్చర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త తిరుపతి అర్బన్ హౌసింగ్ లేఅవుట్లలో అవినీతి అక్రమాలు జరిగాయని గతంలో మేము తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీజేపీ నేత మిడతల రమేష్ ఆరోపించారు. గృహ నిర్మాణ శాఖలో జరిగిన అవకతవకలు, అవినీతిపై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు లేఖలు పంపినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తిరుపతి జిల్లాలో చేపట్టిన గృహ నిర్మాణాలలో వివిధ దశలలో ఉన్న 6,157 ఇళ్లకు అధిక చెల్లింపులు చేశారని వెల్లడించారు. తిరుపతి అర్బన్ లేఅవుట్లలో 4173 గృహాలకు నిర్మాణ స్థాయి కంటే అధిక చెల్లింపులు జరిగాయన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసినట్లుగా 5243 పూర్తికాని ఇళ్లను ఆన్‌లైన్‌లో నమోదు చేశారని చెప్పారు. తిరుపతి జిల్లాలో గృహ నిర్మాణ శాఖలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ అధికారులు ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు. ఆఇళ్లను పూర్తి చేసినట్లు లబ్దిదారులకు కేటాయించినట్టు తప్పుడు నివేదికలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారని వెల్లడించారు. అవినీతి అక్రమాలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకపోగా, వారికి ఇన్‌చార్జి పదవులుఇచ్చి అవినీతిని ప్రోత్సహిస్తున్నారని హౌసింగ్ అధికారులపై మండిపడ్డారు. హౌసింగ్ విజిలెన్స్ అధికారులు వెంకట కృష్ణయ్య, రాజు అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేయమని అధికారులకు ఒక అవకాశం ఇచ్చారా అని అడుగుతున్నానన్నారు. ఇన్‌చార్జి పీడీగా ఉన్న దయాకర్ పదవీ కాలంలో జరిగిన అవినీతి అక్రమాలను కప్పిపుచ్చాలని తిరుపతి హౌసింగ్ అధికారులు నిర్ణయించుకున్నట్లు తెలిసిందన్నారు. ఈఈ శ్రీనివాసులు, ఏఈ రమణయ్య, డీఈ మోహన్ పథకం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు సమర్పించారని వెల్లడించారు. ఇలాంటి చర్యలతో రాష్ట్రంలో హౌసింగ్‌లో జరిగిన అక్రమాలు వెలుగులోకి రాకపోగా, ప్రధాని నరేంద్ర మోడీ ఆశించిన లక్ష్యం నీరు గారి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లాలో గృహ నిర్మాణ శాఖలో జరిగిన అవినీతి విజిలెన్స్ అధికారులు బట్టబయలు చేయాలని కోరారు.

జామాయిల్ తోట కొట్టడానికిలేదంటు దాడి

జలదంకి,ఫిబ్రవరి17,ప్రభాతవార్త: జలదంకి మండలం తిమ్మసముద్రంలో కాసు మహేశ్వరరావు,కుటుంభ సభ్యులపై అదే గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు తదితరులు మంగళవారం దాడిచేసి గాయపరచారు.బాదితుల కదనం మేరకు మహేశ్వరరావు తనకు గల పొలంలో 30ఏళ్ళనుంచి సాగుచేస్తున్నామని చెప్పారు.అయితే ఆపొలంలో ప్రస్తుతం జామతోట సాగులోవుండగ. పక్వానికి వచ్చిన అనంతరం కర్రను కొట్టేక్ర మంలో గ్రామానికే చెందిన వెంకటేశ్వర్లు ఆయన కుటుంభ సభ్యులు మనోజ్‌లు ఉన్నపళంగ తోటలోనికి ప్రవేశించి కర్రను కొట్టడానికి లేదని అటకాయించి ప్రశ్నించిన తమపై దాడిచేశారని ఆరోపించారు.గాయాలైనవారు కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

తహసిల్‌దార్ కార్యాలయం ఎదుట గట్టుపల్లి దళితుల నిరసనతమ

పొలాల విషయమై స్పష్టత నివ్వాలని డిమాండ్

జలదంకి,ఫిబ్రవరి17,ప్రభాతవార్త: జలదంకి మండలం గట్టుపల్లి దళితుల భూముల విషయమై మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంగి.నెలలు తరబడితహసిల్‌దార్ కార్యాలయం చుట్టు తిరిగి తమకుపట్టాలిచ్చిన భూములకు హద్దులు చూపించాలని వేడుకున్న న్యాయం జరగలేదని. దళితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యాలయం ముందు బైటాయించారు. న్యాయం చేయాలని పెట్టపెట్టున నినాదాలు చేశారు. ఏదో ఒకటి తేల్చేవరకు కదలబోమని తెగేసి చెప్పారు.వంట,వార్పుంకు యత్నించారు.తమకు స్పష్టతనివ్వాలని తహసిల్‌దార్ శీతామహాలక్ష్మిని వేడుకున్నారు.భూముల విషయంలో స్పష్టంగ తెలిసిన తహసిల్‌దార్ ఎందుకని దాటవేత దోరణి అవలంబిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.పరిస్థితి జటిల మౌతుందని గ్రహించి తహసిల్‌దార్ పోలీసులకు ఫిర్యాదుచేశారు.కావలి డిఎస్‌పి శ్రీధర్,సిఐ గిరబాబు,జలదంకి ఎస్ఐ లతీఫున్నీషలు తమ సిబ్బందితో తరలివచ్చారు.తహసిల్‌దార్‌తో సమస్యపై మాట్లాడారు.అనంతరం దళిత ప్రతినిదులు రమణయ్య,జనార్దన్ తదితరులతో చర్చించారు.సున్నితమైన సమస్యను సానుకూలంగ పరిష్కరించుకోవాలని సూసించారు.అనంతరం తహసిల్‌దార్ శీతామహాలక్ష్మి నిరసన కారుల వద్దకు వచ్చి పదిరోజుల సమయమిస్తే నివేదిక సిద్దంచేసి పై అదికారులకు నివేదించి న్యాయం చేస్తామని హామీఇచ్చింది.దీంతో దళితులు నిరసనను విరమించారు.

యువ భారత్ వాలెంటీర్లకు నోటిపికేషన్

కలిగిరి, పిబ్రవరి 17, ప్రభాతవార్త : జిల్లా యువజన ఆద్వర్యంలో మై భారత్ యువ వాలిటీర్లనియమకాలకు ఉత్సాహవంతులైన యువతీ యువకులకులనుండి దరకాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర నేడు ఓ ప్రకటనలో తెలిపారని యంపిడిఓ ప్రత్యూష తెలిపారు.ఆసక్తి,అర్హత కలిగిన యువత ఈ అవకాశాలను వినియోగించుకోవాలన్నారు.యువ వాలెంటీర్లకు సంభందించి వెంటనే దరకాస్తు చేసుకోవాలన్నారు.ఈ వాలెంటీర్ల నియమకాలకు సంభందించి కనీసం 10వతరగతి పాసై ఉండాలని ఏప్రేల్01నాటికి 18సంవత్సరాలు మరియూ గరిష్టంగా 29సంవత్సరాల లోపువారైఉండాలి.నెల్లూరు జిల్లా వాసులై ఉండాలన్నారు.ప్రస్తుతం రెగ్లర్ విధ్యార్దులు ఈ పథకానికి అనర్హులన్నారు.ఎంపిక పక్రియలో ఉన్నత విధ్యార్హతలు కలిగికప్యూటర్ పరిజ్ఞానం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు.ఎంపైకైన యువ వాలెంటీర్లకునలకు రు. 5000లు గౌరవ వేతనం అందించ బడుతుందన్నారు.దరకాస్తులు స్వీకరించుటకు ఈనెల 20లోగా అందజేయాలన్నారు.ఆసక్తి కలిగిన యువకులు గడువులోగా దరకాస్తులు చేసుకోవాలన్నారు.వివరములకు 9963533440పోన్ చేయాలని జిల్లా అధికారి ఆకుల మహేందర్‌రెడ్డి తెలిపారు.

సొసైటీలకు తాళాలు.. ఇబ్బందుల్లో రైతులు

జీవో 36ను వెంటనే అమలు చేయాలని డిమాండ్

కోవూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ పిలుపుమేరకు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ సహకార శాఖ ఉద్యోగులు చేపడుతున్న నిరవదిక సమ్మె మంగళవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సొసైటీలకు తాళాలు వేసి నిరవదిక సమ్మెకు సహకార సంఘాల ఉద్యోగులు దిగడంతో సొసైటీ పరిధిలోని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బంగారంపై రుణాలు తీసుకోవాలన్నా, పొలంకు సంబంధించి రుణాలు పొందాలన్నా సహకార సంఘాలు సమ్మెలోకి వెళ్లడంతో రైతులు సొసైటీల చుట్టూ కాళ్లు అరిగేలా తిరగాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం సహకార సంఘాల ఉద్యోగుల డిమాండ్లను ఆశించిన మేర పరిష్కారంకు నోచుకోకపోవడంతో సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవదిక సమ్మెకు సహకార సంఘాల ఉద్యోగులు దిగారు.ఈ సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 2019 తర్వాత సహకార సంఘాల్లో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. వారికి జీవో 36ను అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలయ్యే రిటైర్‌మెంట్ వయస్సును 62కు పెంచాలన్నారు. సొసైటీ ద్వారా కాకుండా బీసీసీబీల ద్వారా రైతులకు రుణాలు ఇస్తున్నారని, దీని వలన సొసైటీలు నిర్వీర్యం అయ్యే పరిస్థితి వస్తుందన్నారు. ఈ విధానాన్ని మార్పు చేసి అన్ని సేవలు సహకార సంఘాల ద్వారా రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన కార్యదర్శి రామానాయుడు మాట్లాడుతూ తాము ఇన్ని రోజులుగా దీక్షలు చేపడుతున్నా ప్రభుత్వం కానీ, సహకార శాఖ ఉన్నతాధికారుల్లో గానీ ఎటువంటి స్పందన లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జీవో 36ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2019 నుంచి 2024 వరకు పెండింగ్‌లో ఉన్న వేతానాల సవరణ చేయాలన్నారు.

తప్పనిసరిగా తమ చేతులను పరిశుభ్రం చేసుకోవాలి

కోవూరు ఫిబ్రవరి17 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామ నాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థినులకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలను అందించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు భోజనం చేసే ముందు తప్పనిసరిగా తమ చేతులను పరిశుభ్

ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయండి : డిడిఓ వాణిరెడ్డి

కోట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రజల వద్ద నుంచి ఇంటి పన్నులు నూటికి నూరుశాతం వసూలు చేయాలని డిడిఓ వాణిరెడ్డికోరారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆమె పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలంటే ప్రధానంగా ఇంటి పన్నుల వసూళ్లు ఎంతో కీలకమన్నారు. మార్చి నెలాఖరులోగా మండలంలోని 21 పంచాయతీల్లో నూరు శాతం పన్నులను వసూళ్లు చేయాలని కోరారు. కొన్ని పంచాయతీలు బాగా వెనుకబడి ఉన్నాయని చెప్పారు. సమీక్ష సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఆకస్మికంగా తనిఖీ : ఎంపిడిఓ

కోట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న (యుఎఫ్ఎస్) యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఖచ్చితత్వంతో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దీలిప్‌కుమూర్ సూచించారు. ఆయన మంగళవారం మండల పరిధిలోని వెంకన్నపాళెం, వంజివాక, తిమ్మానాయుడుపాళెం,తదితర గ్రామాల్లో సర్వే జరుగుతున్న తీరును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్త తో మాట్లాడుతూ ఈ సర్వేప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరుతాయన్నారు. కుటుంభ సభ్యుల వివరాలు, ఆదాయం, సమాచారం, సామాజిక ఆర్థిక స్థితిగతులు పూర్తిగా పరిశీలించి నమోదు చేయాలన్నారు. ప్రజలకు సర్వే ఉద్దేశ్యం ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యం,తప్పుడు నమోదు జరిగితే అటు వంటి సిబ్బందిపై చర్యలు తీసుకొవడం జరుగుతుందన్నారు.యూనిఫైడ్ సర్వే ప్రభుత్వ విధానాలకు పునాది లాంటిదన్నారు.దీన్ని అత్యంత బాధ్యతగా నిర్వహించాలని దీలిప్ కుమార్ కోరారు.

సమస్యలపై విఆర్ఓల నిరసన

కోట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త రెవెన్యూ శాఖలో రోజు రోజుకు ఉన్నతాధికారుల ఒత్తిడి కారణంగా క్షేత్రస్థాయిలో విఆర్ఓలపై పనిభారం ఎక్కువవుతుందని, దీంతో విధులు సక్రమంగా చేయలేక మానసిక ఒత్తిడితో ఎంతో మంది విఆర్ఓలు ఆందోళన చెందుతున్నారని కోట మండల విఆర్ఓల అసోసియేసన్ అధ్యక్షుడు పూడి కృష్ణయ్య అన్నారు.మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జిలు ధరించి విఆర్ఓలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూడి కృష్ణయ్య మాట్లాడుతూ విఆర్ఓల సమస్యలను పరిష్కరించాలని, సర్వేయర్ల సమస్యలను పరిష్కరించాలని గత డిసెంబర్ నుంచి ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నా ఏమాత్రం రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికే అమరావతి జెఎసి నాయకులు అధికారులతో మాట్లాడుతున్నారని, సమస్యలు పరిష్కరించకపోతే అందరూ ఐక్యంగా కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో విఆర్ఓలు సుబ్రహ్మణ్యం, ఏడుకొండలు, వెంకటరమణయ్య, వెంకటరమణమ్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కోటలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

కోట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1నుంచి 19 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలకు ఆల్‌బెండజోల్ మాత్రను డిప్యూటి డిఎంహెచ్ఓ పద్మావతి పంపిణీ చేశారు. స్థానిక శ్యామసుందరపురం ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నులి పురుగుల నివారణ అత్యంత కీలకమని తెలిపారు. నులిపురుగుల వలన రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగింపు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని పిల్లలందరికీ ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, ఐసిడిఎస్ విభాగాల సమన్వయంతో మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు మాత్రలు వేసుకోవాలని తెలిపారు. పరిశుభ్రత పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ మస్తానయ్య, చిట్టేడు ఆరోగ్య ఉపకేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘ ఉద్యోగుల విధులు బహిష్కరణ

కోట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త సహకార సంఘం ఉద్యోగులు రెండోరోజు మంగళవారం తమ విధులను బహిష్కరించారు. రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెలో ఉంటామని ఊనుగుంటపాలెం సిఇఓ రామిరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ప్రభుత్వంతో తమ రాష్ట్ర నాయకులు పలుమార్లు చర్చలు జరిపినా ఫలితం లేదన్నారు. గుంటూరులో ఆ శాఖ కార్యాలయం ఎదుట వంటా వార్పు వంటి వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేకపోవడంతో నిరవధిక సమ్మెలో కొనసాగుతున్నట్లు చెప్పారు. అలాగే తిన్నెలపూడి, కొత్తపాలెం, సిద్ధవరం, చిట్టేడు సొసైటీల సిఇఓలు కూడా నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు.

నెల్లూరుపల్లి కొత్తపాలెంలో పొలం పిలుస్తోంది

కోట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి సుచేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాల్లో జమ కావాలంటే ఖచ్చితంగా రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రైతులు ఆర్ఎస్ఎ కేంద్రాల్లో గాని కోట మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో గాని వివరాలు తీసుకొస్తే నమోదు చేస్తారని పేర్కొన్నారు. రైతులు పొలానికి సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్‌లు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, ఫోన్ లింక్ అయిఉంటే ఈ ఫోన్ నంబర్ తీసుకురావాలని కోరారు.

మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

సంగం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త సంగం జెడ్పి హైస్కూల్‌లో మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమం ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య నేతృత్వంలో నిర్వహించారు. పిఎం శ్రీపథకం కింద ఎంపికైన పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం అని తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు ఏసిఎస్ఆర్ సైన్స్ మెడికల్ కాలేజి ప్రొఫెసర్ డాక్టర్ కాలేషా సాహెబ్ వ్యవహరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితం నాశినమై పోతుందని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కస్తూరిబా గాంధీ బాలికల విశ్వ విద్యాలయాలను పరిశీలించిన ఏఎంఒ

సీతారామపురం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త సీతారామపురం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం జిల్లా సమగ్ర శిక్ష ఏఎంఒ జి.సుధీర్‌బాబు పల్లిపాడు డైట్ లెక్చరర్స్ ఎస్‌కెజి షఫివుల్లా, టి.రజనీసైట్ ఇంజనీర్ షేక్ అహ్మద్‌బాషాలు టీంగా ఏర్పడి జిల్లాలోని 12 కస్తూరిబా గాంధీ బాలికల విశ్వ విద్యాలయానుతనీఖి చేస్తు సాయింత్రం సీతారామపురం కస్తూరిబా గాందీ బాలికల విద్యాలయానికి వచ్చారు. సీతారామపురం కెజిబివి లోని 6 నుండి ఇంటర్ వరకు విద్యార్థుల సామర్థ్యాలను పరిక్షించి వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రెమిడియల్ క్లాస్‌లను నిర్వహించి అభ్యసనా సామర్థ్యాలు మెరుగు అయ్యేలా చూడాలన్నారు. పిల్లల హాస్టల్ వసతులను పిల్లలకు ఆహారంగా అందించే సరుకుల నాణ్యతను స్టాకు రిజిష్టర్ క్లాస్ రిజిష్టర్, ఉపాధ్యాయల హాజర్ రిజి ష్టర్లను పరిశీలించారు.పదో తరగతి వంద రోజుల యాక్షన్ ప్లాన్ విధానాన్ని పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలు తక్కువగా ఉన్నట్లు గమనించి ఉపాధ్యాయులందరితో సమీక్షి నిర్వహించి పదోతరగతి విద్యార్థులం దరు రైజింగ్ స్టార్‌లోకి వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో వారి వెంట ఎంఇఒ మస్తాన్ వలి తదితరులున్నారు.

పలువురి బౌతికాయాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : కావలి 25వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు అరుమళ్ళ వెంకటేశ్వర్లు తల్లిఆరుమళ్ళ జయమ్మ, స్థానిక ముసునూరు 16వ వార్డు మర్రి చెట్టు గిరిజన కాలనీకి చెందిన టిడిపి నాయకురాలు భూ దూరి సుజాత నాయనమ్మ కొమరగిరి రామసుబ్బమ్మ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే వారి నివాసాలకు వెళ్ళి బౌతికాయాలను దర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలి

కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతను పాటించాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. మున్సిపాలిటి మెప్మా ఆధ్వర్యంలో మిషన్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మెప్మా సిఆర్‌సి కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. స్థానిక తుమ్మలపేట రోడ్డులోని జడ్పి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు అల్జెంద్రజల్ టాబ్లెట్ తినిపించడం జిరగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ పాల్గొని మాట్లాడారు. పిల్లలు, పెద్దలు వ్యక్తిగత పరిశుభ్రత ఎలా పాటించాలి, బాత్ రూములు, బట్టిలో ఆటలు ఆడినపుడు, భోజనం చేసేటప్పుడు చేతులను ఎలా శుభ్రపరుచుకోవాలో వంటి వాటిపై క్షుప్తంగా వివరించారు. నులిపురుగుల నివారణకు 6నెలలకు ఒక్కసారి పిల్లలకు టానిక్ రూపంలో పెద్దలకు మాత్రల రూపంలో ప్రభుత్వం ఉచరితంగా అందించడం జరుగుతోందన్నారు. డాక్టర్లు,ఎన్ఎంలు, ఆశావర్కర్లు, పాఠశాల హెచ్ఎంలు,ఉపాధ్యాయులు, సిఎంఎం భారతి సిఓలు కొండ య్య, అరుణకుమారి, సునీత, ప్రసన్న, ఆర్‌పిలు, హెచ్ఆర్‌పిలు స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగులను నివారించవచ్చు

నెల్లూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త -వైద్యం నేటి ఆదునిక సమాజంలో జీవన విధానంలో ఆహారపు అలవాట్లు కారనంగా చిన్న పిల్లల్లో నులిపురుగుల సమస్య తీవ్రంగా ఉందని, దీనిపై పీహెచ్‌పీ అసోసియేషన్ వారు నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.చందన్‌రెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుజబుజ నెల్లూరులోని శేషు ఇంగ్లీషన మీడియం హైస్కూల్ మంగళవారం జరిగిన అవగాహన సదస్సు, ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభ్వం నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో ఏడాదికి రెండు సార్లు నివారణ చర్యలు చేపడుతుందని, ప్రస్తుత జీవన విధానం, ఆహారపు అలవాట్లు కారణంగా ఒకటి నుంచి 19 ఏళ్ల లోపల పిల్లల్లో నులిపురుగుల సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. ఈ కారణంగా పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పౌష్టికాహార లోపం, బలహీనత ఆందోళన కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు కూడా ఏర్పడడంతో కొందరిలో శారీరక, మానసిక ఎదుగుదల మందకొడిగా ఉంటుందని తెలిపారు. కలుషితమైన ఆహారాలు లేదా పానీయాలు తీసుకోవడం వల్ల ఈ నులిపురుగులు ఏర్పడతాయని వీటిని నిర్మూలించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని, ఐదేళ్లలోపు చిన్నారులకు సిరప్, ఐదేళ్లు దాటిన వారికి మాత్ర మధ్యాహ్నం భోజనానంతరం వేయాలి అన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాంః బద్దెపూడి నరసింహ గిరి 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహగిరి మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఇత వ్యాధులకు మందులు వాడుతున్న వారు ఈ మాత్ర వేసుకోకూడదు అన్నారు. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే నులిపురుగులు వ్యాపిస్తాయని, కలుషిత ఆహారం, ఈగలు వాలిన తినుబండారాలు, దుమ్ము, దూళి పడిన ఆహార పదార్థాలు తినడం వల్ల, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన ద్వారా, కాళ్లకు చెప్పులు లేకుండా మరుగుదొడ్డికి వెళ్లడం ద్వారా, ఆకు కూరలు, కాయకూరలు, పండ్ల వంటి వాటిని శుభ్రమైన నీటితో కడగకపోవడం వల్ల వ్యాపిస్తాయని అన్నారు. యూపీహెచ్‌సీ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం రోజున డివార్మింగ్ చేయబడని పిల్లలకు ఫిబ్రవరి 24వ తేదీన జరిగే మాప్ అప్ రోజు ఆల్బెండజోల్ 400 మిల్లీ గ్రాములు మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. పిల్లలు, కిషోర బాలల కడుపులో నులి పురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని, శారీరక, మానసిక, ఎదుగుదల లోపాలు కలిగి ఉంటారని తెలిపారు. అనంతరం నిర్వాహకులు డాక్టర్ ఆర్.చందన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, జనసేన 25వ డివిజన్ అధ్యక్షులు కుడుముల సురేషన, పీహెచ్‌పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, దేవరకొండ శ్రీనివాసులు, ఏఎన్ఎం ఏ. పావని, ఆశా వర్కర్ ఆర్.యశోద, స్కూల్ ఇన్‌చార్జి బోనబోయిన యశ్వంత్, టిప్పు పాల్గొన్నారు.

రైలు డీకొని వృద్ధుడు దుర్మరణం

బిట్రగుంట ఫిబ్రవరి 17 ప్రభాతవార్త విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని కావలి తెట్టు రైల్వే స్టేషన్‌ల మధ్య కి. మి నెంబర్ 231/46 పోస్టుల మధ్య దిగువ లైన్ లో సుమారు 6065సంవత్సరాలమధ్య గల వృద్ధుడిని రైలు డీకొనడం వల్ల మృతి చెందారని కావలి జిఆర్పి పోలీస్ లు తెలిపారు. మృతుడు నల్లని నిండు చేతుల జర్కిన్, తెల్లని నిండు చేతుల లాల్చీ, తెల్లని పైజమా ధరించి ఉన్నాడని, యాచాకుడిగా భావిస్తూ కేసును జిఆర్పి ఎస్ఐ వెంకటరావు దర్యాప్తు చేస్తున్నారు.

19న శ్రీవారి రథం ట్రయల్ రన్

బోగోలు బుచ్చి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త మండలం కొండబిట్రగుంట లోని శ్రీ ప్రసన్నవేంకటేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో 19న గురువారం ఉదయం 09.00 గంటలకు రోడ్లు భవనముల శాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, గ్రామ పెద్దలు, ధర్మకర్తలు, దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో శ్రీవారి రథం ట్రైల్ రన్ నిర్వహించబడుతుందని ఆలయ ఈవో ఆరవ రాధాకృష్ణ తెలిపారు గత రెండు సంవత్సరాల నుండి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో ఆపశ్రు తులు చోటు చేసుకోవడంతో ఏడాది ముందస్తుగా ఈ కార్యక్రమం గ్రామస్తుల, అధికారుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు..

కన్నులపండగగా శ్రీమల్లేవ్వరస్వామి కళ్యాణం

కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : కావలి శివాలయం నందు కుంభమాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమ వారం రాత్రి శ్రీదుర్గా బ్రమరాంబా సమేత మల్లేశ్వర స్వా మి కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో జరిగింది. స్వామివారికి ప్రత్యేకంగా పూలతో అలంకరించి వేదపండి తులచే వేదమంత్రాలతో స్వామికి కళ్యాణం నిర్వహిం చారు. ఆలయ ప్రధాన అర్చకులు శశిధర్ గురుకుల్ ఈ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. పట్ట ణంలోని పరిసర ప్రాంతల నుంచి భక్తులు వేలాదిగా, ప్రముఖులు అధికసంఖ్యలో ఈ కార్యక్రమంలో పా ల్గొని స్వా మివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కళ్యాణంకు ఉభ యకర్తలుగా విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ డొడ్ల విజయ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీ దంపతులు వ్యవహరించారు. అనంతరం స్వామిని గజేంద్రుని వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు.

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

పొదలకూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త పొదలకూరు మండలంలోని బి.చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జరిపారు. మొదట విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి నినాదాలు ద్వారా నులిపురుగుల నివారణ గురించి తెలియజేశారు. తర్వాత ఉపాధ్యాయులు నులిపురుగుల నివారణ గురించి వివరించారు. పిల్లలలో నులిపురుగులు ఎక్కువగా ఉంటాయి దీనివలన రక్తహీనత, పోషకాహార లోపం వస్తాయి దీని వలన చదువులో చురుగ్గా ఉండలేరు, నీరసంగా ఉంటారు. దీనికి మనం చేతులు శుభ్రంగా కడుక్కోవడం, గోళ్లు కత్తిరించుకోవడం, మనం శుభ్రమైన ఆహారం తీసుకోవడం, బయట చెప్పులు ధరించడం, ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని వివరించారు. తర్వాత ఆశా వర్కర్ జయమ్మ ఆల్బెండజోలు మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర రావు, సుబ్బారావు పాల్గొన్నారు.

కాళేశ్వర స్వామి సన్నిధానంలో తహశీల్దార్ దంపతులు

కొడవలూరు,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: మండలంలోని గండవరం గ్రామంలో వెలసియున్న శ్రీ గంగా పార్వతి సమేత ఉదయ కాళేశ్వర స్వామి సన్నిధానంలోకి స్థానిక తహశీల్దార్ మాతృమూర్తి, ఉపాధ్యాయురాలు కందుల అరుణ,తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి,అన్వేష్‌కుమార్‌రెడ్డి కుటుంబ సమేతంగా వీచేయడంతో ఆలయ అధికారులు,అర్చకులు వేదమంత్రాలతో సాంప్రదాయంగా ఆహ్వానించి స్వామి అమ్మవార్లకు విశేష పూజలు చేసి తీర్థప్రసాదాలు తహశీల్దార్ కుటుంబ సభ్యులకు అందజేశారు.జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవంఊరేగింపు కార్యక్రమంలో తహశీల్దార్ కుటుంబ సభ్యులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

దైవదర్శనానికి వెళ్లిన రెవెన్యూ అధికారులు

కొడవలూరు,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: మండలం గండవరం గ్రామంలో వెలసియున్న శ్రీ గంగా పార్వతీ సమేత ఉదయ కాళేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం కార్యక్రమానికి తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, మండల, గ్రామ రెవెన్యూ అధికారులు కలసి పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్ర సాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ గాయత్రి, సీనియర్ అసిస్టెంట్ మస్తాన్, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్న, వీఆర్వోలు షరీఫ్, శ్రీనివాసులు, సుబ్బయ్య,సురేష్, ఏడుకొండ లు,యు.సురేష్,రమేష్ గ్రామ సిబ్బంది సునీల్, నాగరాజు, మస్తాన్ మరియు షరీఫ్ పాల్గొన్నారు.

పురవీధుల్లో ఉదయకాళేశ్వర స్వామి రథోత్సవం

కొడవలూరు, ఫిబ్రవరి 17 ప్రభాత వార్త: మండలంలోని గండవరం గ్రామంలో శ్రీ గంగా పార్వతీ సమేత ఉదయ కాళేశ్వర స్వామి రథోత్సవం పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగించారు. అడుగడుగునా భక్తులు వారి మొక్కులు తీర్చుకునేందుకు కర్పూర హారతులు స్వామి అమ్మవార్లకు సమర్పించారు. రాత్రి తెప్పోత్సవంలో స్వామి అమ్మవార్లు కమనీయంగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ఎలాంటి అవాంఛక సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాలమేరకు కొడవలూరు సిఐ సురేంద్రబాబు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, స్థానిక ఎస్సై కోటిరెడ్డి, పలు శాఖ అధికారులు, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

సైదాపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రాపూరు ప్రాజెక్టు పరిధిలోని సైదాపురం మండలంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుండి 6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రాపూరు సీడీపీవో సునంద మండల పరిధిలోని గిద్దలూరు, ఊటుకూరు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆమె స్వయంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం నులిపురుగుల నివారణకు మండలంలోని 83 అంగన్‌వాడీ కేంద్రాల్లో నులిపురుగుల నివారణపై ఆల్బెండజోల్ మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఆరు నుంచి 19సంవత్సరాలు కలిగిన వారిని గురించి అంగన్‌వాడీ కేంద్రాల మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు స్కూటీ డి ఇరువురికి తీవ్ర గాయాలు

కోవూరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త కోవూరు లోని జాతీయ రహదారి పడుగుపాడు లారీ యాడ్ సమీపంలో మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు స్థానిక లారీ యాడ్ సమీపంలో జాతీయ రహదారిపై నెల్లూరు వైపు నుంచి కావలికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు అదే మార్గంలో ముందు వెళ్తున్న స్కూటీని వేగంగా ఢీకొంది ఈ సంఘటనలో స్కూటీపై ప్రయాణిస్తున్న రేగడి చేలికా గ్రామానికి చెందిన కమల్ తేజ్ గోపాలకు తీవ్ర గాయాలు అయ్యాయి సమాచారం తెలుసుకున్న కోవూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు ట్రాఫిక్కు అంతరాయం కాకుండా చర్యలు చేపట్టారు ఈ మేరకు తీవ్రంగా గాయపడి ఇరువురిని 108 అంబులెన్స్ లో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్టు.పోలీసులు తెలిపారు..

పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలి

కోవూరు ఫిబ్రవరి17 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ పరిధిలోని గృహస్తులు ఇంటి పన్ను, కుళాయి పన్ను లను సకాలంలో చెల్లించి గ్రామా భివృద్ధికి సహకరించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని పగుడుపాడు పంచాయతీ పరిధిలోని పలు గృహాల్లో ఇంటి యాజమానులతో మంగళవారం ఆయన ప్రత్యేకంగా చర్చించారు. మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలోనే ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఇందుకు ఇంటి యాజమానులు పూర్తిస్థాయిలో తమ సహకారం ఇస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో

ఎమ్మెల్యే చొరవతో ఎల్ఓసి చెక్కు మంజూరు

కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి చొరవతో పట్టణంలోని 11వ వార్డుకు చెందిన శెట్టిపల్లి క్రిష్ణతేజ స్కిన్ గ్రాఫ్టింగ్ సర్జరీ నిమిత్వం 1,20,517లు ఎల్ఓసి చెక్కు మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదేశాలతో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు చెక్కును బాధి కుటుంబ సభ్యులకు స్తానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం అందజేశారు. వైద్యానికి అవసరమైన సాయం ముందుగా అందడంపై బాదితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా స్థాయి అబాకస్ పరీక్షలలు సత్తా చాటిన రత్నం విద్యార్థులు

బుచ్చి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త జిల్లా స్థాయిలో జరిగిన అబాకస్ ఎగ్జామ్‌లో (స్పీడ్ మ్యాథ్స్)లో బుచ్చి రెడ్డిపాళెంరత్నం ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు పలు విభాగాలలో విజేతలుగా నిలిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను జిఎం చెంగల మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్స్ డి.వినయ్ తేజ,ఎస్‌కె రోషన్ హామీద అభినందించడం జరిగింది. అబాకస్ ఉపాధాయుని కృష్ణవేణిని ఈ సందర్భంగా అభినందిస్తు సన్మానించారు. విద్యార్థిని విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని జిఎం మల్లికార్జునరావు కాంక్షించారు.

గురుకుల పాఠశాలను పరిశీలించిన స్టేట్ జాయింట్ డైరక్టర్

సంగం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలోని గురుకుల పాఠశాలని ఎన్‌డిడి ప్రోగ్రామ్ లో భాగంగా స్టేట్ జాయింట్ డైరక్టర్ డాక్టర్ కామేశ్వర ప్రసాద్ సందర్శించి నులిపురుగుల మాత్రలు (అల్బెండ్ జోల్ 400ఎంజి) వేసే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. పిల్లలతో మమేకమై ఎన్‌డిడి ప్రోగ్రాం గురించి వివరించడం జరిగింది. అల్బెండ్ జోల్ మాత్ర మింగక పోవడం వల్ల రక్తహీనత ఉదర సంబందిత వ్యాధులు గురించి పిల్లలకు ఆన్‌లైన్ వీడియో చూపిస్తు పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ అశోక్,పఠాన్ జమీర్,ఆరోగ్య విస్తరణ అధికారి మల్లెం కొండయ్య, హెల్త్ సూపర్ వైజర్ జలీల్ అహ్మద్,కళాశాల ప్రిన్సిఫల్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా మల్లేశ్వరస్వామి రథయాత్ర

కావలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : కావలి పాత ఊరు శివాలయంలో శ్రీదుర్గా భ్రమరాంభా సమేత మల్లేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సూచలనతో ఆలయ ఈఓ అరవ రాధాక్రిష్ణ సహకారంతో వ్యవస్థాపక ధర్మకర్త కస్తవరాజు వెంకటమల్లికార్జున క్రిష్ణమోహన్ సలహాలతో ప్రధాన అర్చకులు శశిదర్ గురుకుల్ పర్యవేక్షణలో రథయాత్ర అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. రథయాత్ర మేళ తాళాలతో పురవీధుల్లో అత్యంత వైభవంగా కన్నులపండగలా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని నైవేద్యాలను అందజేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి రథాన్ని లాగేందుకు భక్తులు ప్రజలు పోటీపడి భక్తిని చాటుకోవడం జరిగింది.

హనుమంత సేవలో కోదండరామస్వామిగా శ్రీదేవి భూదేవి సమేతుడైన కళ్యాణ వెంకటేశ్వరస్వామి

బుచ్చి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ ఏరియాలోని రామకృష్ణ నగర్‌లో వెలిసటువంటి శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్దానం వద్ద బ్రహ్మోత్సవాల్లో భాగంగా హనుమంత వాహనంపైన కోదండరామస్వామి వారుగా శ్రీదేవి,భూదేవి సమేతుడైన కళ్యాణ వేంకటేశ్వరస్వామి గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

బంగారు ఉంగరం కోసమే హత్య

చిల్లకూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త చిల్లకూరు మండలం రెట్టపల్లిలో ఈనెల 13వ తేదీన జరిగిన రమణా రెడ్డి హత్య కేసును పోలీసులు ఛేదించారు. హత్యకు పాల్పడిన నిందితుడు పసుపులేటి శ్రీనివాసులును అరెస్ట్ చేశారు. మంగళవారం సీఐ శేఖర్ బాబు చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితుడు శ్రీనివాసులు బంగారు ఉంగరం కోసమే రమణా రెడ్డిని హత్య చేసినట్లు తెలిపారు. జామాయిల్ కర్రతో తలపై కొట్టి హత్యకు పాల్పడ్డాడని, హత్య అనంతరం మృతుడి చేతికి ఉన్న ఉంగరాన్ని తీసుకొని గూడూరులో ఉన్న ఓ పాన్ బ్రోకర్ దుకాణంలో 30 వేల రూపాయలకు కుదువ పెట్టినట్లు తెలిపారు. నిందితుడు ఆటో నడుపుకుంటూ పందులు మేపేవాడని, చెడు వ్యసనాలకు బానిసై బంగారం కోసం రమణారెడ్డిని అంతమొందించినట్లు వెల్లడించారు. మృతుడు రమణారెడ్డి గేదెల మేపుకుంటూ జీవనం సాగించేవాడు. ప్రతిరోజు లాగే గేదెలు మేపుకునేందుకు వెళ్లి మరలా ఇంటికి తిరిగి రాలేదు. అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరుసటి రోజు ఉదయం గ్రామం సమీపంలోని జామాయిల్ తోటలో శవమై కనిపించాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి క్లూస్ టీం సహాయంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నాలుగు గ్రాముల ఉంగరం కోసం వ్యక్తిని హత్య చేశాడు అన్న వార్త ఇటు స్థానికులకు, నిత్యం బంగారం వేసుకునే వారిని భయభ్రాంతులకు గురిచేసింది. ఈ సమావేశంలో ఎస్సై సురేష్ బాబు, సిబ్బంది ఉన్నారు.

వీఆర్వోలకు పని ఒత్తిడి తగ్గించాలి నల్ల బ్యాడ్జీలతో ఆందోళన చేపట్టిన వీఆర్వోలు

చిల్లకూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త మండలం గ్రామ రెవెన్యూ అధికారులకు పని ఒత్తిడి తగ్గించాలని మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో వీఆర్వో సంఘాలు ఆధ్వర్యంలో నిరసన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జేఏసి, ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం చేపడుతున్న కార్యాచరణలో భాగంగా వీఆర్వోలపై పని ఒత్తిడి పెంచడం వల్ల వీఆర్వోలకు యాక్సిడెంట్లకు గురికావడం కొంతమంది ఆత్మహత్యలకు పాలవడం జరుగుతుందన్నారు. జనవరి 12వ తేదీ నుండి వర్క్ టు రూల్ అమలు చేయాలని, రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు ఉన్నతాధికారులకు తెలియజేసి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల్లో వర్క్ టు రూల్ అమలు చేస్తూ ఉంటే కావాలనే కొంతమంది అధికారులు షోకాజు నోటీసులు ఇవ్వడం బలవంతంగా రాత్రులు పగలు టైంతో సంబంధం లేకుండా సెలవు రోజులు పండగ రోజుల్లో కూడా పనిచేయాలని ఒత్తిడి చేయడం జరుగుతుందన్నారు.

ప్రతి నెల ఒకటో తేదీన ఆదివారం సెలవు రోజు వస్తే ముందు రోజే పెన్షన్ పంపిణీ చేస్తున్నారు. సెలవ రోజు పనిచేసినందుకు మరుసటి రోజు సెలవు తీసుకుని లాగా సీఎం చెబుతూ ఉంటే ఇక్కడ అధికారులు రోజువారి విధులు సర్వేలు విషయంలో అధికారులు మాత్రం టైం తో సంబంధం లేకుండా రాత్రి పగలు సెలవు రోజుల్లో పండగ రోజుల్లో కూడా విధులు చేయమని ఒత్తిడి చేస్తూ వేధిస్తున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన రిసర్వేలో పాస్ పుస్తకాల జరిగిన తప్పులు విషయం సరిచేసి ఆ పుస్తకాలు ఇవ్వాలని ఉన్నతాధికారులకు తెలియజేస్తున్న పంపిణీ చేయమనడం రైతులకు తప్పుడు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరగదని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా సామాన్యతాధికారులు రీ సర్వే పాస్ పుస్తకాల్లో తప్పులు లేకుండా రైతులకు అందజేయాలంటే వీఆర్వోలకు సర్వేలకు కావలసిన సమయం ఇచ్చి ఆదుకోవాలని ముఖ్యమంత్రికి విన్నవించు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, గూడూరు డివిజన్ విఆర్వోల అధ్యక్షులు గిద్దలూరు రమణయ్య బి. శ్రీనివాసులు,శ్రీనివాసులు విద్యావతి, శివశంకర్ రాజు తదితరులు ఉన్నారు.

ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి - వ్యవసాయశాఖ అధికారిణి

సైదాపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త గ్రామాల్లో పొలం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని పొక్కందల గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మాట్లాడుతూ వ్యవసాయశాఖ కమీషనర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఆదేశాలమేరకు మండలంలో రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పొలం ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.ముఖ్యంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నగదు జమ అవుతున్న రైతులు, అదే విధంగా అన్నదాత సుఖీభవ పడని వారు ఈ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల వ్యవసాయ శాఖకు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రైతులకు అందుతాయని ఆమెఅన్నారు. వెంటనే రైతులు స్థానిక రైతు సేవా కేంద్రానికి వెళ్లి వ్యవసాయ సహాయకులను సంప్రదించి మీ యొక్క ఆధార్‌కార్డు,పొలంపాస్ బుక్,ఓటీపీనెంబరు వచ్చే ఫోన్ నెంబరును తీసుకెళ్లి ఉన్న తాధికారుల ఆదేశాలమేరకు నెలాఖరు లోపుఫార్మర్‌రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆమె తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

గూడూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త గూడూరు పట్టణంలోని చిల్లకూరు శేషమ్మ మునిసిపల్ హై స్కూల్ నందు సత్యాన్వేషి బ్రౌన్ బలిదానం ఫిబ్రవరి 17 పురస్కరించుకొని పాఠశాల నందు విద్యార్థులకు పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి జ్ఞాపికలు, బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వేగూరు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఫిబ్రవరి 17 సత్యం కొరకు పోరాడిన బ్రూనో 425 సంవత్సరాల క్రితం ఇటలీలో సజీవ దహనం చేయబడ్డారని అతన్ని ఏడు సంవత్సరాలు పైగా కఠిన కారాగార శిక్ష అనుభవించాడని శిక్షలు అనుభవించే రోజుల్లో కూడా అప్పటి మత పెద్దలు మీరు ప్రచారం చేసింది తప్పని ప్రజలకు చెప్పండి మిమ్మల్ని విడుదల చేస్తాము అని చెప్పినా నేను నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఉన్నాను నా మరణానంతరం అయినా మీరు నిజం తెలుసుకుంటారని చెప్పాడని అన్నారు. సత్యం కోసం నిలబడిన బ్రూనో ఎంతో మందికి ఆదర్శమని అతన్ని ఎక్కడైతే సజీవ దహనం చేశారో కొన్ని సంవత్సరాలు అనంతరం మత పెద్దలు తాము చేసిన పొరపాటుని గ్రహించి బ్రూనోని దహనం చేసిన చోటనే అతని నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేసారన్నారు. విద్యార్థులు కూడా చిన్ననాటి నుంచే సత్యం కోసం నిలబడి సత్యం కోసమే ప్రయత్నం చేయాలని జనవిజ్ఞాన వేదిక ఆశిస్తుందని అందుకే మీకు పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సి.ఎస్.ఎం ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శ్రీనివాసులు, టీచర్లు, చెంచు నారాయణ, రామమోహన్, పురుషోత్తమరావు, సుబ్బారావు, ప్రభాకర్, శ్రీనివాసాచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కరెంటోళ్ళ జనబాట" కార్యక్రమం విజయవంతం

నెల్లూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త-వైద్యం : జిల్లా వ్యాప్తంగా ఈ రోజు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కరెంటోళ్ళ జనబాట" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘ వేంద్రం నెల్లూరు టౌన్ డివిజన్ పరిధిలోని బివి నగర్ సెక్షన్‌లోని పడారు పల్లి ప్రాంతాన్ని సందర్శించి, అక్కడి విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్షంగా సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. **ఈ సందర్భంగా జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ మాట్లాడుతూ** వినియోగదారుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి తక్షణ పరిష్కారం అందించాలనే లక్ష్యంతో, విద్యుత్ శాఖ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లోథేటి శివశంకర్ ఆదేశాల మేరకు"కరెంటోళ్ళ జనబాట" కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం మరియు శుక్రవారం క్రమం తప్పకుండా నిర్వహించబడుతుందని వివరించారు. జిల్లా అంతటా అధికారులు, సిబ్బంది ఉదయం 7.30 గంటలకే ఫీల్డ్‌కు చేరుకుని కార్యక్రమాన్ని ప్రారంభించి, లూజ్ లైన్లు, డామేజ్ అయిన విద్యుత్ పోల్స్, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్లు, చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్లను తాకడం, కండక్టర్ డామేజ్ వంటి సమస్యలను గుర్తించి, ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తూ తక్షణ పరిష్కార చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తక్కువ ఎత్తులో ఉన్న కొన్ని ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి, వెంటనే వాటికి ఎస్టిమేషన్ సిద్ధం చేసి పంపించాలని, సంబంధిత పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఫేస్డ్ మ్యానర్‌లో ఫైవ్ వైర్ వ్యవస్థకు సంబంధించి కూడా ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని సూచించారు.అదేవిధంగా ఫీల్డ్ పర్యటనలో వినియోగదారుల నుంచి వచ్చిన స్పందనపై వివరాలను సేకరిస్తున్నామని, ఈ యాప్ మరింత సమర్థవంతంగా పనిచేయడానికి క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది గమనించిన లోపాలను కార్పొరేట్ కార్యాలయం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టౌన్) శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంప్రసాద్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీషిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

వింజమూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త వింజమూరు చెర్లతోటలో వెలసియున్న శ్రీషిర్డీ సాయిబాబా ఆలయ 22వ వార్షికోత్సవ వేడుకలు భక్త జనసందోహం మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం శ్రీషిర్డీ సాయిబాబా భక్త బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే సాయిబాబా వారికి విశేష పాలాభిషేకాలు అలంకరణలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బాబాకు మంగళహారతులు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమానినన నిర్వహించారు. సాయంత్రం రంగు రంగుల విద్యుత్ దీపాలతో పూలలతో ఆలయాన్ని కనువిందుగా అలంకరించారు. బాబాకు పూల అలంకరణ నిర్వహించి ప్రత్యేక హారతులు ఇచ్చారు. అనంతరం నిర్వహించిన పల్లకి సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భజన కీర్తనలు సాయిరాం సాయిరాం నినాదాల మధ్య బాబాకు పల్లకి ఊరేగింపు వైభవంగా సాగింది. సాయినాధుని సేవకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

వెట్టి చాకిరి నిర్మూలన గోడపత్రిక ఆవిష్కరణ

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ఫిబ్రవరి 9వ తేదీన వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన చట్టం-1976 అమలుకు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వజ్రోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో నెల్లూరు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. తొమ్మిదో తేదీ నుండి ఈ నెల 16వ తేదీ వరకు జిల్లాలోని అనేక మండలాల్లో అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి వారోత్సవాలుగా అవగాహన సదస్సులు చేపట్టాయి. ఈ సందర్భంగా ఈరోజు (మంగళవారం) నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేతుల మీదుగా వెట్టి చాకిరి నిర్మూలనకు సంబంధించిన గోడ పత్రికలు విడుదల చేశారు. గోడపత్రిక ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో వెట్టి చాకిరి నిర్మూలన కోసం జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహిస్తూ పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎవరైనా బాల కార్మికులను లేదా ఇతర కార్మికులను వెట్టి చాకిరికి గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, ఏఆర్డి సంస్థ డైరెక్టర్ షేక్ బషీర్ మాట్లాడుతూ గత వారం రోజులుగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విస్తృత ప్రచారం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ ఉప కమీషనర్ విజయ్ కుమార్ రెడ్డి, డివిఎంసి సభ్యులు పోలయ్య, బాపట్ల సత్యవతమ్మ, చక్రం శ్వేత, సుదర్శన్, నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పెంచలయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. ఫోటో

ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులను సన్మానించిన జిల్లా ఎన్జీవో నేతలు

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త మంగళవారం ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బందారుపల్లి వెంకటేశ్వర్లు కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ ఆధర్వంలో ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కిరణ్ కుమార్‌ని స్థానిక ఎన్జీవో హోం నందు ఘనంగాసత్కరించారు. ట్రెజరీ అసోసియేషన్ నాయకులు రమణారెడ్డి, ఎన్జీవోస్ జిల్లా కార్యవర్గ సభ్యులు నందిమండలం ఆంజనేయవర్మ, లక్కాకుల పెంచలయ్య, రాజేంద్ర, సురేష్, డీఈవో రాజేంద్ర, సతీష్, కరుణమ్మ, నగర అధ్యక్షులు చిలక రామకృష్ణారెడ్డి, కార్యదర్శి ఏవి కృష్ణకుమార్, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షులు కే స్వర్ణలత, మహిళా చైర్ పర్సన్ ఎల్ నవోదయ కన్వీనర్ జి లక్ష్మి, ట్రెజరీ అసోసియేషన్ నాయకులు, ఇరిగేషన్ అసోసియేషన్ నాయకులు, తాలూకా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో డాక్టర్ కిషోర్స్‌రత్నం విద్యార్థుల విజయం

నెల్లూరు,ఫిబ్రవరి17 ప్రభాతవార్త-విద్య ఎన్‌టిఏ విడుదల చేసిన జాతీయస్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లో గల డాక్టర్ కిషోర్స్ రత్నం జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి విజయ కేతనం ఎగురవేశారు. కే.వెంకట జివితేష్ 99.055 పర్సంటైల్స్ సాధించి సత్తా చాటగా, వి.గౌతమ్‌రెడ్డి 98.687, డి.భానుప్రకాష్ 97.581 పర్సంటైల్స్ సాధించారు.ఈ సందర్భంగా మంగళవారం ఉత్తమ పర్సంటైల్స్ సాధించిన వారికి అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యాసంస్దల జిఎం రామూర్తినాయుడు మాట్లాడుతు తమ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్త పర్సంటైల్స్‌ను సాధించటం గర్వకారణమన్నారు. అలాగే నగరంలో ఒకే ఒక్క క్యాంపస్ నుండి 20మందికి పైగా విద్యార్థులు జెయియి మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధించి అడ్వాన్స్‌కు అర్హత సాధించటం జరిగిందన్నారు. తమ అధ్యాపకుల నిరంతర కృషి, పటిష్టమైన విద్యాప్రణాళిక, ఒత్తిడి లేని విద్యతో ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించటం జరిగిందన్నారు. ఈ విద్యార్థులకు తమ విద్యాసంస్దల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణకిషోర్, డాక్టర్ వాసంతి కిషోర్, రోషిణి, అంబికా ఈశ్వర్‌లు ప్రత్యేకంగా అభినందించారన్నారు. మెయిన్స్‌లో రాణించిన వీరు త్వరలో జరుగనున్న అడ్వాన్స్ ఫలితాల్లో కూడా ప్రతిభ కనపరచాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ అడ్వైజర్ నరసయ్యనాయుడు, ప్రిన్సిపాల్ కెవిడి.మనోజ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తా చాటిన విశ్వసాయి విద్యార్థులు

నెల్లూరు,ఫిబ్రవరి17 ప్రభాతవార్త-విద్య ఎన్‌టిఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి సత్తాచాటా రు.సి హెచ్.శరణ్య97.42 పర్సంటైల్స్ సాధించి సత్తా చాటగా ఎం.మహిధర్‌రెడ్డి95.58, గుణసాయి94.98 పర్సంటైల్స్, బి.శ్రీనివాసులు 94.54 , కే.సాస్య లహరి 94.5 పర్సంటైల్స్ సాధించారు.ఈ సందర్భంగా మంగళవారం ఉత్తమ పర్సంటైల్స్ సాధించిన వారికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యాసంస్దల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ, డైరెక్టర్ వై.శివసంకేత్‌లు ఈఈ సందర్భంగా మా ట్లాడు తు తమ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్త పర్సంటైల్స్‌ను సాధించటం సంతోషంగా ఉందని, 7 మంది విద్యా ర్థులు 90కిపైగా , 36మంది విద్యార్థులు 80కిపైగా సాదించటం జరిగిందన్నారు. అలాగే 56మందికి పైగా విద్యార్థులు జెయియి మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధించి అడ్వాన్స్‌కు అర్హత సాధించటం జరిగిందన్నారు. తమ అధ్యాపకుల నిరంతర కృషి తో వీరుత్వరలో జరుగనున్న అడ్వాన్స్ ఫలితాల్లో కూడా ప్రతిభ కనపరచాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించ